

# నవభూమి

## పాలమూరు

అనుబంధం

22 మార్చి ,2025 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in

### ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఒక ప్రత్యేకమైన

# గుర్తింపుకార్డు ఉండాలి

- ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు ఉండాలి
- ప్రభుత్వం యూడిఐడి ( యూనిక్ డిజేబుల్ ఐడి)ని అమల్లోకి
- ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు
- మీసేవ ఆపరేటర్లతో సమన్వయం చేసుకోవాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):**ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు ఉండాలని ప్రభుత్వం యూ డి ఐ డి ( యూనిక్ డిజేబుల్ ఐడి)ని అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యూనిక్ డిజేబుల్ ఐడి అంశంపై ఎంపీడీవోలు, మీసేవ ఆపరేటర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు ఉండాలని ప్రభుత్వం యూ డి ఐ డి ( యూనిక్ డిజేబుల్ ఐడి)ని అమల్లోకి తీసుకొచ్చిందని చెప్పారు. రానున్న రోజుల్లో యు డి ఐ డి పోర్టల్ ద్వారానే దివ్యాంగులకు ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. యూ డి ఐ డి కార్డు కోసం దివ్యాంగులు ఆన్లైన్ (%షష. ంఖుజశ్రీఖఎఖఅఖతీస. స్త్రశీజ. ఱఅ%) ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. ఆన్లైన్ లో అప్లై చేసి లాగిన్ చేసుకున్న తర్వాత స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా, వైద్యులు అసెస్మెంట్ చేయడానికి తేదీ నిర్ధారించడం జరుగుతుందన్నారు. వైద్యుల అసెస్మెంట్ పూర్తయిన తర్వాత దివ్యాంగులకు యూడిఐడి కార్డు పోస్ట్ ద్వారా ఇంటికి వస్తుందని చెప్పారు. గతంలో సదరం పోర్టల్ ద్వారా కేవలం 7 డిజేబులిటీస్ కి మాత్రమే అవకాశం ఉండేదని, ఇప్పుడు యూ డి ఐ డి పోర్టల్ లో 21 డిజిబిలిటీస్ కి అవకాశం ఉందని చెప్పారు.



దివ్యాంగులకు యూ డి ఐ డి అప్లై చేసే విషయంలో మీసేవ ఆపరేటర్లది కీలక పాత్రని, ఆన్లైన్లో అప్లై చేసే సమయంలో దివ్యాంగుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని చెప్పారు. ఫోన్ నెంబర్, ఇంటి అడ్రస్ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మీసేవ ఆపరేటర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి వో ఉమాదేవి, డిఎంహెచ్వో శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు

# ఆమోదంపై హర్షం

- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం
- పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పెబ్బేరు పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు.

జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, వైద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్స్ కల్పించే బీసీ రిజర్వేషన్ల బిల్లు తీసుకొచ్చిన విధంగానే, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ బిల్లును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఆమోదింప చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టిన జరిగిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు వెన్ను దండగ ఉంటుందనే విషయం బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుతో రుజువైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగేందర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు గంధం రాజశేఖర్,గంధం రంజిత్ కుమార్,వెంకటరమణ,ఆవుల కురుమూర్తి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సత్యనారాయణ,పాతపల్లి రవీందర్ నాయుడు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ధారపోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వీలైనంత త్వరగా పరిష్కరించాలి






# అధికారంలో లేకపోయినా ప్రజల గుండెల్లో స్థానం



# పదో తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ






**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు సరస్వతి శిశు మందిర్ స్కూల్, హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రం నందు పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు . విద్యార్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలలో 6853 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దు

## రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంతా రెడ్డి

**కోదాడ మార్చి21(నవభూమి ప్రతినిధి)** విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దని, దేశ ప్రగతికి మీరే మూల స్తంభాలని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి, పదవ తరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించాలని రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంతా రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం పది పరీక్షల సందర్భంగా రేస్ అకాడమీ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారన్నారు. విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రతి విద్యార్థి నిరంతరం కష్టపడుతూ, ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి కోదాడ పట్టణానికి రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇంటర్మీడియట్ బోధనలో భాగంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రేస్ ఐఐటి కళాశాల ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ స్వేచ్ఛా రెడ్డి, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కె శివ శంకర్., తాటికొండ శ్రీనివాస్, వెంకట్, బెల్లంకొండ కాశయ్య రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, నాగేశ్వరరావు త్రివేణి , ప్రత్యూష , తదితరులు పాల్గొన్నారు.




### పెండింగ్‌లో ఉన్న పీఎం విశ్వకర్మ దరఖాస్తులను

# వీలైనంత త్వరగా పరిష్కరించాలి

- పీఎం విశ్వకర్మ కింద ఎంపికై శిక్షణ తీసుకున్న లబ్ధిదారులకు అవగాహన సమావేశం
- పీఎం విశ్వకర్మ పథకాన్ని వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో పెండింగ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ కులవృత్తులకు సంబంధించి పీఎం విశ్వకర్మ కింద ఎంపికై శిక్షణ తీసుకున్న లబ్ధిదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం వారికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ పథకాన్ని వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి శిక్షణ ఇచ్చిన సింక్రోస్ సర్వ్ ఏజెన్సీకి కలెక్టర్ అభినందనలు తెలిపారు. శిక్షణ తీసుకున్న వారంతా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాలిటీల్లో, పెండింగ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ అప్లికేషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ధ్రువపత్రాలు అందుకున్న వారిలో 37 మంది కుమ్మరి చేతి వృత్తుల వారు, 33 మంది శిల్పి శిక్షణ పొందిన వారు, మరికొందరు ఇతర చేతివృత్తుల్లో శిక్షణ పొందిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ ఏడి శివరాం ప్రసాద్ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ను శాలువాతో సన్మానించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఎం ఎస్ ఎం ఈ ఏడి శివరాం ప్రసాద్,








పరిశ్రమల శాఖ జీఎం జ్యోతి, బిజీ సంక్షేమ అధికారి ఇందిరా, పరిశ్రమల శాఖ అధికారి నాగేష్, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, అసిస్టెంట్ ఎల్ డి ఎం సాయి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అధికారంలో లేకపోయినా

# ప్రజల గుండెల్లో స్థానం

## సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు

**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** సిపిఐ దేశంలో, రాష్ట్రంలో అధికారంలో లేకున్నా ప్రజల గుండెల్లో స్థానం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు అన్నారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26, 2024 నాటికి 100వ సంవత్సరంలోకి అడిగి పెట్టిందన్నారు. దేశంలో ఉండేళ్ల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. స్వాతంత్రం కోసం, తెలంగాణ ప్రజలను నిజాం నుంచి విముక్తి కోసం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. కార్మిక కర్షక పీడిత తాడిత ప్రజల గొంతుకగా చట్టసభల్లో బయట పోరాడుతుందన్నారు. పోరాటాల ఫలితంగా దేశంలో పేదలకు ప్రభుత్వ భూమి పంపిణీ, నివేశన స్థలాలు, రైతులకు రుణమాఫీ, పింఛన్లు, తదితర ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. సిపిఐ బలపడితేనే పేదలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. పట్టణం గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా వందేళ్ళ పోరాట చరిత్రను స్మరించుకొని, భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. శత జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ హాజరవుతున్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ వర్ధంతి రోజు మార్చి 23న జరిగే శత జయంతి ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక సభ్యులు కళావతమ్మ , శ్రీరామ్,రమేష్, గోపాలకృష్ణ, నేతలు పృథ్వినాదం, వంశీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకలు



**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి జిల్లాలోని ప్రముఖులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి జన్మ దిన శు భాకాంక్షలు తెలియజేయగా సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కల్వకుర్తి తిలక్ నగర్‌లో దొంగల బీభత్సం



**కల్వకుర్తి,మార్చి 21,నవభూమి :-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని తిలక్ నగర్ లో శ్రీను పవర్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు పడ్డట్లు కల్వకుర్తి కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళితే శ్రీను పవర్, తిలక్ నగర్, కల్వకుర్తి పట్టణం నివాసి బుధవారం 20వ తారీకు ఉదయం 10:30 గంటలకి బంధువుల పెళ్లికి వెళ్లి గురువారం రోజు ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టబడి బీరువాలో ఉన్న మూడు తులాల బంగారు ఆభరణాలు,40 తులాల వెండి ఆభరణాలు,కొంత నగదు గుర్తుతెలియని దొంగలు దొంగిలించినారనిబాధితుడు కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది అని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో రేషన్ డీలర్ మృతి





**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం అంబేద్కర్ నగర్ కాలనీ సమీపంలో జూరాల కాలువ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని చెలిమిల్ల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ హనుమంతు(59) అక్కడికక్కడే మృతిచెందారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.




### పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ముందే

# పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

- వనపర్తి జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలు
- మొత్తం 6853 మంది విద్యార్థులు
- 11 మంది విద్యార్థులు గైర్హాజరు
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి వనపర్తి జిల్లాలోని 36 కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పోలీస్ బందోబస్తు, ప్రాథమిక తాత్కాలిక వైద్య కేంద్రం, విద్యార్థులకు తాగు నీరు వంటి మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు.ప్రశ్నా పత్రాలు తెరిచే సూపరింటెండెంట్ హాల్లో సి.సి. కెమెరా ఏర్పాటు చేశారా లేదా అని పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్ లతో సహా పరీక్ష కేంద్రంలో ఏ ఒక్కరికీ సెల్ ఫోన్ లోపలికి తీసుకువచ్చే అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా సరే సెల్ ఫోన్ పరీక్ష కేంద్రం బయటనే ఉంచి రావాల్సి ఉంటుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో 36 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 6853 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా మొదటి రోజు 6842 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 11మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ గని, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

### పెండింగ్‌లో ఉన్న పనులను

# మార్చి చివరి తేదీ నాటికి పూర్తి చేయాలి

- పెండింగ్‌లో ఉన్న పనులపై సమీక్ష సమావేశం
- సిసి రోడ్ల పనులు కూడా వేగంగా పూర్తి చేయాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** జిల్లాలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను మార్చి చివరి తేదీ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈ డబ్ల్యు ఐ డి సి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈ డబ్ల్యు ఐ డి సి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను మార్చి చివరి తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్ ఫండ్స్ కింద పంచాయతీ రాజ్ శాఖకు కేటాయించిన 44 పాఠశాలల్లో, ఈడబ్ల్యుఐడీ సిటీ కేటాయించిన 20 అంగన్వాడీ భవనాల్లో, ఆర్ అండ్ బి కి కేటాయించిన నాలుగు అంగన్వాడి భవనాల్లో మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖల పరిధిలో ఎఫ్ డి ఆర్ నిధులతో చేపట్టిన సిసి రోడ్ల పనులు కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేయడమే కాకుండా వాటికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లను కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, ఆర్ అండ్ బి డి ఈ సీతారామస్వామి, ఈడబ్ల్యుఐడీసీ ఈఈ, ఆయా శాఖల డి ఈ లు, ఏఈలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సాహసోపేత నిర్ణయం:మాజీ మంత్రి చితరంజన్ దాస్

**కల్వకుర్తి,మార్చి 21,నవభూమి :** మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ కు మాజీ మంత్రి చిత్తరంజన్ రాజుతో పాటు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మాజీమంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాహసోపేత నిర్ణయం తీసుకుందని మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మార్గ నిర్దేశం లో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కు చట్టబద్ధత కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,పెద్దయ్య యాదవ్,గోపాల్, మర్దక్ సైదులు,పర్షపాకుల శేఖర్ లు పాల్గొన్నారు.



# గర్భనిర్ధారణ పరీక్షల వివరాలను నమోదు చేయాలి

### డాక్టర్ ఝాన్సీ



**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం డాక్టర్ ఝాన్సీ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ప్రైవేట్ డైగ్నోస్టిక్ సెంటర్స్ వారికి గర్భనిర్ధారణ పరీక్షల వివరాలను ప్రతి రోజు గూగుల్ షీట్ నందు పేర్లతో సహా నమోదు చేయవలెనని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, నర్సింగ్ రావు, యశోద, వెంకట్, డైగ్నోస్టిక్ సెంటర్ల వారు పాల్గొనటం జరిగింది.

# భూనిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

### వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామ పెద్దచెరువు భూ నిర్వాసితులకు జూరాల అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు జూరాల కార్యాలయం దగ్గర వినతిపత్రం అందజేశారు.వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గత 25 ఏళ్ల నుంచి పేద ప్రజల భూములు చెరువులో మునకకు గురై పంటలు పండడం లేదన్నారు .చెరువు నీటికి పొలాలు మునిగిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రకటనపై హర్షం

### మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

**కల్వకుర్తి,మార్చి 21, నవభూమి:-** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదింపచేయడం హర్షించదగిన విషయమని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు 42 శాతం ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ చేయడం చాలా గొప్ప విషయమని ఇది ఏ సీఎం వల్ల కాలేదని, కేవలం మన ప్రాంతానికి చెందిన మన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లసాధ్యమైందన్నారు.ఒక పట్టుదల నిబద్ధత, చట్టబద్ధత తీసుకొచ్చినటువంటి ఏకైక వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు.ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు,పోరాటాలు చేస్తున్న గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని పట్టీ పట్టనట్టుగా చూస్తూ కూర్చున్నారే తప్ప ఏలాంటి కులగణన,వర్గీకరణ చేయలేదని ఎవరి వల్ల సాధ్యం కానిది ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి చేసి చూపించాడని అన్నారు.గత ప్రభుత్వం పదేళ్లు పరిపాలించి ప్రజలకు చేసింది ఏమీ లేదు. కానీ నువ్వు ఇప్పుడు కులగణన పేరుతో మోసం చేసిందని అంటున్నావ్, కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ కుల గణన జరిగింది,కానీ కెసిఆర్ నువ్వుఏమంటున్నావు కులగనన గా జరగలేదని అంటున్నావ్ నీ పాలనలో ఏం జరిగింది. అంటూ హెచ్చరించారు మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### అక్రమ లే అవుట్ యజమానులు, ప్లాటు

# యజమానులు త్వరగా మేల్కొండి

- గడువు ముగిసిన మార్చి 31 తర్వాత అక్రమ లే ఔట్ల పై కఠిన చర్యలు
- వెంటనే ఎల్.ఆర్.ఎస్. క్రమ బద్ధీకరణ చేయించుకోండి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి మార్చి 21(నవభూమి ప్రతినిధి):** అనుమతిలేని, అనధికారులే అవుట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం సాయంత్రం జిల్లాల వారీగా ఎల్.ఆర్.ఎస్ పురోగతి పై హైదారాబాద్ మున్సిపల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతకు ముందు 47,974 మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకోగా వారిలో ఇప్పటి వరకు దాదాపు 37,401 మంది ప్లాటు యజమానులకు డబ్బులు కట్టవలసిందిగా కోరుచు నోటీస్ లు జారిచేసినట్లు తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ లేని ప్లాటు యజమానులు 1217 మంది ఇప్పటి వరకు డబ్బులు కట్టినవారికి ప్లాటు క్రమబద్ధీకరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అక్రమ లే అవుట్ స్థలాల పై చర్యలు సైతం తీసుకోవడం జరుగుతుందని అందువల్ల జిల్లాలోని అక్రమ లే అవుట్ యజమానులు, ప్లాటు కొనుగోలు చేసిన వారు ప్రభుత్వం కల్పిస్తున్న సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అక్రమ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేయించుకోవాలని కోరారు. ఇప్పుడు ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ చేయించుకునే వారికి 25 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, మార్చి 31 తర్వాత అక్రమ లే ఔట్లను ప్లాట్లుగా గుర్తించడం జరగదని హెచ్చరించారు. అందువల్ల జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ లేని ప్లాటు యజమానులు జాగ్రత్త పడి గడువులోపల క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. ఎల్.ఆర్.ఎస్ కొరకు ఇంతకు పూర్వం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులకు ఫోన్ చేసి సమాచారం సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు

**గద్వాల నవభూమి:-** పదో తగరతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో 60 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిచనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు మొత్తం 10,598 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. అందులో రెగ్యులర్ విద్యార్థులు 10,553 మంది ఉండగా 45 మంది ప్రవేటు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. గెర్యులర్ విద్యార్థుల్లో 5,242 మంది బాలురు ఉండగా 5,311 మంది బాలికలు ఉన్నారు. పది పరీక్షల నిర్వాహణకు మొత్తం 590 మంది ఇన్విజిలేటర్లు, 60 మంది సూపరింటెండెంట్లు, 60 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించారు. అదేవిధం గా మాస్‌కాపీయింగ్‌కు తావు ఇవ్వకుండా జిల్లా వ్యాప్తం గా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు నిర్దేశించిన తేదీల్లో పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచా మని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ తెలిపారు. విద్యా ర్థులను పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిర్మల విద్యాలయంలో ఏర్పాట్లను డీఈవో రమేష్‌కుమార్ పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, పెన్ను, పెన్సిల్ స్కేలు కు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. వనపర్తి జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 6,853 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం 36 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 36 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 400 పైగా ఇన్విజిలేటర్లను నియమించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలోని 40 పరీక్షా కేంద్రాల్లో 7,717 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు 40 మంది సీఎస్, 40 డీవోలు, 40 మంది సిట్టింగ్ స్క్వాడ్స్, 431 ఇన్విజిటిలేటర్స్, ఇతర అధికారులు విధులు నిర్వహించనున్నారు.పది పరీక్షలు సజావుగా జరగాలి కలెక్టర్ బదావత్ సంతోష్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సజావుగా సాగేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన ట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నా రు. గురువారం దోమలపెంట ఎస్ఎల్‌బీసీ వద్ద ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్ర వారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. విద్యార్థులు ఆందో ళనకు గురికాకుండా ప్రశాంత వాతావర ణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల చుట్టూ కట్టుదిట్ట మైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.



# ఘనంగా బిజెపి నేత రాజేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

## అభిమానులు గజమాలతో శుభాకాంక్షల వెల్లువ



**కల్వకుర్తి, నవభూమి:–** ఊర్కొండ మండల అధ్యక్షులు కె .రాజేందర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలను ఊర్కొండ మండలం హనుమాన్ కమాన్ వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అభిమానులు అధ్యక్షుడిని గజమాల, శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు.కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు.అనంతరం అధ్యక్షులు, హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల స్వీకరించారు.అధ్యక్షులు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు తన పై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజును ఇంత ఘనంగా నిర్వహించిన అభిమానులకు కృతజతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల నాయకులు, బూతు అధ్యక్షులు,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభివృద్ధే ధ్యేయం

**నారాయణపేట, నవభూమి:–** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చరిత్రాత్మక బిల్లులకు చట్టబద్ధత కల్పించడం అభినందనీ యమని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు క్యారాలయంలో నియోజకవర్గ ముఖ్యనాయకులతో సమావేశమై మాట్లాడారు. బీసీలకు 42 శాతం, ఎస్సీ వర్గీ కరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం తెలిపా రన్నారు. ఇది వరకు ఉన్న పాలకులు ఎవరూ చేయలేదని, కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చె ప్పిన విధంగా కట్టుబడి సీఎం రేవంత్‌రెడ్డి రెం డు బిల్లులకు చట్టబద్ధత కల్పించారన్నారు. బడ్జె ట్‌లో అన్ని వర్గాల సంక్షేమంతో పాటు మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఒక నారాయణపేట నియోజకవర్గంలోనే రూ. 195కోట్ల రైతు రుణమాఫీ అయ్యిందన్నారు. ప్ర భుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కాంగ్రెస్ కార్యకర్తలు గడప గడపకు వివరించి, రాబోయే స్థానిక సంస్థాగత ఎన్నికల కు సిద్ధం కావాలన్నారు. స్థానిక ఎన్నికల్లో రిజ ర్వేషన్లతో లబ్ధి చేకూరుతుందన్నారు. అంతకు ముందు సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు కాం గ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, వైస్‌చైర్మెన్ హన్మంతు, ఆర్టీవో బోర్డు మెంబర్ పోషల్ రాజేష్, సింగిల్ విండో అధ్య క్షుడు ఈదప్ప, నరహరి, బాల్‌రెడ్డి, హరినారాయణబట్టడ్, సరాఫ్ నాగరాజ్, సాయిబాబ, సు? దాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎమ్మె ల్యేను నియోజకవర్గ ముఖ్య, యువ నాయకు లు పోటా పోటీగా శాలువాతో సత్కరించారు. అదేవిధంగా కస్తూర్బాలో ఎమ్మెల్యే విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు.నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు నియోజకవర్గంలో వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ గ్రామీణ ప్రాంత నీటి సరఫరా అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్ప టికప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. బోర్ల మరమ్మతు తక్షణమే చేపట్టాలన్నారు.



# ఫ్రూట్ కవర్లతో నాణ్యమైన దిగుబడి

**కొల్లాపూర్, నవభూమి:–** తెలుగు రాష్ట్రాల్లోనే కొల్లాపూర్ మామిడికి డిమాండ్ ఉంది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నాణ్యమైన దిగుబడి వస్తోంది. కొల్లాపూర్ నియోజకవర్గంలో కోటి ఫ్రూట్ కవర్లతో 24వేల 800 ఎకరాల్లో మామిడి పంటను రక్షించుకున్నారు. గత ఏడాది కన్నా నాణ్యమైన దిగుబడి సాధించేందుకు ఫ్రూట్ కవర్లు ఎంతో ఉపయోగపడ్డాయని ఉద్యానవన శాఖ అధికారులు అంటున్నా రు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లా పూర్, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో 33వేల 841 ఎకరాల్లో మామిడి సాగుచేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి ప్రతీ రోజు 300 టన్నుల మామిడిని హైదరాబాద్‌లోని బాట సింగారం ఫ్రూట్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. మంచి కాయ సైజు, రంగు ఉన్న టన్ను మామిడి రూ.1.20 లక్షల నుంచి రూ.1.50 లక్షల వరకు ధర పలుకుతోందని రైతులు చెబు తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడా ది అధిక ధర పలుకుతోందని రైతులు సం తోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సీడీపీక్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద మామిడి రైతులకు 50 శాతం సబ్సిడీలో ఫ్రూట్ కవర్లు అందించారు. జిల్లా వ్యాప్తంగా 12 లక్షల ఫ్రూట్ కవర్లను పం పిణీ చేస్తే అందు లో కొల్లాపూర్ ని యోజకవర్గంలోనే 11 లక్షల కవర్లు అంద జేశారు. ప్రైవేటులో



దాదాపు 80 లక్షల ఫ్రూట్ కవర్లు కొల్లాపూర్ నియోజకవర్గ మామిడి రైతులు కొనుగోలు చేసినట్లు ఉద్యానవనశాఖ అధికారుల ద్వారా తెలిసిం ది. ప్రైవేటులో ఒక్క కవరు ధర రూ.2.50 పైసల చొప్పున కొనుగోలు చేశారు.మార్కెట్ అందుబాటులో లేక అవస్థలు మామిడి తోటలకు ప్రసిద్ధిగాంచిన కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వపరం గా మామిడి కొనుగోలు కేంద్రం లేక రైతులు అవస్థలు పడుతున్నారు. ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంటను విక్రయించుకునేందుకు హైదరాబాద్ లాం టి మార్కెట్‌కు పంటను తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల ఛా ర్జీలు, అధిక కమిషన్లు, జీఎస్టీ పేరుతో హైదరాబాద్ ఫ్రూట్ మార్కెట్లో వ్యాపారులు దోపిడీ చేస్తున్నారని, అడిగే వారే లేరని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. కొల్లాపూర్ నియోజకవర్గంలో మామిడి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల కష్టాలు తీరుస్తామన్న పాలకుల హామీ నేటికీ తీరని కలగానే మిగిలిందని వాపో తున్నారు.

## గడువులోపు లక్ష్యాన్ని

# పూర్తి చేయాలి

**దామరగిద్ద, నవభూమి:–** లక్ష్యాన్ని గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం మం డల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో గ్రా మీణాభివృద్ధి శాఖ, సెర్ఫ్ కార్యక్రమాల అమలు తీరుపై సంబంధిత అధికారులు, ఉద్యోగులతో స మావేశమై మాట్లాడారు. బ్యాంకు లింకేజీలో వం ద శాతం లక్ష్యాన్ని నాలుగు రోజుల్లో పూర్తి చే యాలన్నారు. దామరగిద్ద మండలంలో ఇంకా 94 శాతమే ఉండడంతో కలెక్టర్ ఏపీఎంపై ఆ గ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఎంటర్ ప్రైజెస్, అ కౌంట్స్ నిర్వహణ ఎంత వరకు వచ్చిందని అడి గి తెలుసుకున్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు ఎలా కొనసాగుతున్నాయని ఆరా తీశా రు. కొన్ని గ్రామాలలో పనులకు కేవలం పది మంది మాత్రమే వస్తున్నారని కూలీలకు అవగా హన ఎందుకు కల్పించడం లేదని కలెక్టర్ ప్ర శ్నించారు. ఎంపీడీవో మండలంలో ఏం చేస్తున్నా రని నిలదీశారు. పనితీరు మెరుగుపరుచుకో వాలని సూచించారు. సమావేశానికి టెక్నికల్ అ సిస్టెంట్ హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. కార్యక్ర మంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, తహసీల్దార్ జలీ ల్, అదనపు డీఆర్డీవో అంజయ్య, డీపీఎం జయ న్న, ఏపీఎం, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలందించాలి ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం ఉంచి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని కలెక్టర్ సిక్తా పట్నా యక్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్యో కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశా రు. అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. మందుల నిల్వ రిజిస్టర్, వైద్య సిబ్బంది హాజరు తనిఖీ చేశారు. ఆసుపత్రిలో నిల్వ ఉంచిన మం దులను, వ్యాక్సిన్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందే వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఇన్ పేషెం ట్ వార్డులో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కు టుంబ తగాదాలతో చెవికి గాయమై చికిత్స కో సం ఆసుపత్రికి వచ్చిన దామరగిద్ద మండల కేం ద్రానికి చెందిన వివాహితతో కలెక్టర్ మాట్లా డారు. నిబంధనల ప్రకారం బాధితురాలికి తగిన న్యాయం, సాయం చేయాలని అక్కడే ఉన్న సఖీ కేంద్రం నిర్వాహకురాలు క్రాంతి రేఖకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సౌభాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

